నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో శనివారం గ్రాడ్యుఎషన్ డే వేడుకలు నిర్వహించారు. 5వ తరగతి పిల్లలకు ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా నారాయణ పాఠశాలల గ్రూప్ ఏజీఎం చైతన్యరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు విద్యతో పాటు అన్ని రంగాల్లో ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు.



అనంతరం నారాయణ విద్యా సంస్థల విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలతో పిల్లల్ని ముందుకు తీసుకెళ్తున్న సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, వైస్ ప్రిన్సిపాల్ రేష్మ, స్రవంతి, సంజీవ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని దాబా వర్కర్ మృతి

నవతెలంగాణ-నేరడిగొండ

కుప్టి ఘాట్‌పై దాబా ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొని రాజస్థాన్‌కు చెందిన దాబా వర్కర్ దిలీప్ గురుజార్(20) మృతి చెందాడు. రాజస్థాన్ దాబా యజమాని శవంతరామ్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున యజమాని పెళ్లి నిమిత్తం వెళ్లడానికి బస్సు ఎక్కించడానికి దిలీప్ వచ్చాడు. ఇచ్చోడ సమీపంలోకి వెళ్లగానే గుర్తుతెలియని వాహనం ఢీకొని దిలీప్ మృతి చెందాడని సమాచారం వచ్చింది. వాహనం ఢీకొట్టడంతో శరీరం నుజ్జునుజ్జు అయింది. పోలీసులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతివేగంగా, అజాగ్రత్తతో వచ్చిన వాహనాన్ని గుర్తించాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజీల ఆధారంగా వాహనాన్ని గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

దళిత జనోద్ధరకుడు బాబు జగ్జీవన్‌రామ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దళిత జనోద్ధరణ కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని అధికారికంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్ దళిత సంఘ నాయకులతో కలిసి పట్టణంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం, జగ్జీవన్ రామ్ చౌక్‌లో గల విగ్రహం వద్ద పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. బాబు జగ్జీవన్‌రామ్ జీవిత చరిత్రపై పాఠశాల విద్యార్థులకు ఈ నెల 14 వరకు ఉపన్యాస, వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరవలేనిదన్నారు. అలాంటి మహనీయుల సేవలను అందరం స్మరించుకోవాలన్నారు. వారి అడుగు జాడల్లో నడవాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ జాతికి అందించిన సేవల గురించి ప్రధానంగా యువత తెలుసుకొని ఆయన మార్గాన్ని అనుసరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. దేశమంతా ఆయన జయంతిని ఒక పండగలా జరుపుకుంటుందని తెలిపారు.

ఎస్టీయూ భవన్‌లో వేడుకలు

బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఎస్టీయూ భవన్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో పాటు కలెక్టర్, ఎస్పీ, అడిషన్ కలెక్టర్ ఇతర జిల్లా ఉన్నతాధికారులు, పలు దళిత సంఘాల నాయకులు హాజరయ్యారు. వేదికపై ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, సమసమాజం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన కృషీ వలుడు జగ్జీవన్‌రామ్ అని వక్తలు కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా ఆయన దేశానికి అందించిన సేవలు నిత్యం స్మరించుకోవాలని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.

పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో..

పీఆర్టీయూటీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో భాగంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణకుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు గోవర్ధన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజు, వినోద్‌రెడ్డి, బాలచందర్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, ఆశన్న యాదవ్, సాగర్‌రెడ్డి, అతర్వ, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పలుచోట్ల ఘనంగా జయంతి వేడుకలు



ఆదిలాబాద్‌లో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, దళిత సంఘాల నాయకులు



నస్పూర్ : జగ్జీవన్‌రామ్‌కు పూలతో నివాళి అర్పిస్తున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్ : బహుజన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్‌రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలకు ఆర్‌డీఓ శ్రీనివాస్‌రావు, ఎస్సీ కులాల అభివృద్ధి అధికారి పోటు రవీందర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, డీఆర్‌డీఓ కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దళితుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్‌రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందే భారత మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, స్వాతంత్రం అనంతరం కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, భారత ఉప ప్రధానిగా వివిధ ఉన్నత పదవులలో దేశ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. వినూత్న సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశిష్ట కృషి చేశారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం యువజన విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బింగి సదానందం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.నర్సింగ్, నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్, సంక్షేమ సంఘం నస్పూర్ మున్సిపాలిటీ ప్రచార కార్యదర్శులు వాసు, విజయ్, యూత్ నాయకులు సుజిత్, ప్రజ్వాల్, జశ్వంత్, అరవింద్, బబ్లూ, నరేష్, తేజ, యశ్వంత్, బన్నీ పాల్గొన్నారు.

మంచిర్యాల : జిల్లా కేంద్రంలో శనివారం కుమురం భీం సేవా సమితి ఆధ్వర్యంలో బాయ్స్ హై స్కూల్ మైదానంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రమేష్, మహేందర్, సత్యనారాయణ, మానస శ్రీనివాస్ పాల్గొన్నారు. టీఎన్జీవో భవన్‌లో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కోశాధికారి అనుముల సతీష్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అంజయ్య, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేశ్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత



నవతెలంగాణ-భైంసా

మండలంలోని వానల్‌పాడ్ గ్రామానికి చెందిన కదం భోజరాం కొన్ని నెలల క్రితం విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ శనివారం తన నివాసంలో ఆయన తల్లి కదం అనుషాబాయికి రూ.5లక్షల చెక్కు అందజేశారు. విద్యుత్ శాఖ తరఫున ఈ చెక్కును అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ ఆదిత్య పటేల్, నాయకులు చందర్ పటేల్, సాయరెడ్డి, రామ్ పటేల్, రాకేష్, కొండూరు సాయి ఉన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాలను ప్రారంభించిని ఏఎస్పీ కాజల్

నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని పాత ఉట్నూర్ రామ్ మందిర్ ఆలయంలో శ్రీరామ్ నవమి ఉత్సవాలను ఏఎస్పీ కాజల్ శనివారం ప్రారంభించారు. స్థానిక రామాలయ కమిటీ ఆధ్వర్యంలో 150 పచ్చని పోరక ఎడ్ల బండ్లతో శోభ యాత్ర నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శాంతియుతంగా శోభా యాత్ర నిర్వహించి, పండుగలను జరుపుకోవాలని అన్నారు. సీతారాముల కళ్యాణ్ మహోత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవీందర్, పూజారి, భక్తులు పాల్గొన్నారు.


బద్దిపోచ్చమ్మ ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విశ్వాసనామ సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలో గల అతి పురాతనమైన కోలిపుర వేములవాడ బద్ది పోచమ్మ ఆలయం నిర్వాహకులు తెలుగు కాలసూచికను ముద్రించారు. శనివారం ఆలయ ప్రాంగణంలో గోపాలకష్ట మఠాధిపతి యోగానంద సరస్వతి, పంచాంగ కర్త బ్రహ్మశ్రీ చికిలి వెంకటేశ్వర శాస్త్రి, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, సామాజికవేత్త ముడుపు మౌనిష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మఠాధిపతి యోగానంద స్వామిజీ భక్తులనుదేశించి మాట్లాడుతూ తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ అనేది వృద్ధిలోకి రావాలని, సనాతన హిందూ ధర్మం ప్రకారం ప్రతి ఇంటిలో ఈ ఉగాది నుండి ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ జరగాలని తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు బోండ్ల నారాయణ, బండారి సంతోష్, ప్రజ్ఞాభారతి కమిటీ సభ్యుడు రాజేశ్వర్ నెమ్మాని, హిందూ ఉత్సవ సమితి సభ్యుడు రాజు ఎన్నావార్, ఆలయ నిర్వాహకులు గాదరి చంద్రశేఖర్, బోండ్ల వెంకటస్వామి, పోల్పెల్లి మురళి, నారుకృష్ణ సాగర్, గాదేవార్ సంతోష్ పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు



నవతెలంగాణ-నార్నూర్

ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ జవహర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆర్‌డబ్ల్యూఎస్, వాటర్ గ్రిడ్ అధికారులతో కలిసి నీటి సరఫరా కోసం బోర్లు, బావులను పరిశీలించారు. నీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట సూపరింటెండెంట్ గంగాసింగ్, వాటర్ గ్రిడ్ ఏఈఈ రాజు ఉన్నారు.

దేశీదారు పట్టివేత



నవతెలంగాణ-జైనథ్

మండలంలోని బెలగాం గ్రామంలో మెస్రం పొచ్చిరాం పాన్ షాప్‌లో 28 90 ఎంఎల్ దేశీదారు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని సీఐ డి.సాయినాథ్, ఎస్సై వి.పురుషోత్తం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం..విశ్వసనీయ సమాచారం మేరకు ఏఎస్ఐ సిరాజ్ ఖాన్ సిబ్బందితో కలిసి పాన్ షాప్‌పై దాడి చేశారు. నిల్వ ఉన్న దేశీదారు బాటిళ్లతో పాటు బాటిళ్లుఅమ్మగా వచ్చిన రూ.2400 స్వాధీనపర్చుకున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఐ తెలిపారు. పేకాట, మట్కా, గంజాయి, దేశీదారు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దని పేర్కొన్నారు.

గంజాయి పట్టివేత

ఐరమెరి : గంజాయి కలిగి ఉన్నాడని ఓ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై గుంపుల విజయకుమార్ ధనోర గ్రామపంచాయతీ పరిధిలోని తుమ్మగూడ గ్రామానికి చెందిన తుకారాం వద్ద సోదాలు చేయగా 255 గ్రాముల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ రూ.6,375 ఉంటుందన్నారు. గంజాయి సాగు చేసి, వినియోగిస్తున్న తుకారాంపై కేసు నమోదు చేసి చేశామన్నారు. ఎస్సైతో పాటు ఎఫ్‌ఆర్‌ఓ మజారుద్దీన్, పంచాయతీ కార్యదర్శి వాజిద్ ఉన్నారు.

కోర్టు డ్యూటీ అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



కోర్టులలో నేరస్తులకు సరైన సమయంలో సరైన శిక్ష పడే విధంగా ప్రతి ఒక్క కోర్టు డ్యూటీ అధికారి పని చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం పోలీసు హెడ్‌క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా గల కోర్టు డ్యూటీ అధికారుల, లైజన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ నమోదైన సందర్భం నుండి కేసు పూర్తి అయ్యేవరకు ప్రతి ఒక్క అంశాన్ని కోర్టు డ్యూటీ అధికారులు పరిశీలించాలని తెలిపారు. అదేవిధంగా దీర్ఘకాలికంగా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న నేరస్థుల సమస్యను అన్నింటిని తీసుకొని వారికి అందజేయాలని తెలిపారు. నేరస్తులు కావాలని కోర్టులకు గైర్హాజరైతే వారిపై బెయిలబుల్ వారెంట్లు జారీ చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని ఎంబిడబ్ల్యు వారెంట్లను తీసుకొని వాటిని ఎగ్జిక్యూట్ చేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క గ్రీవ్ కేసులో అందజేసే ష్యూరిటీలను పరిశీలించాలని, వారికి ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎలాంటి ఫేక్ ష్యూరిటీలను అందజేయకుండా చూడాలన్నారు. కోర్టులలో ఉన్న ప్రతి ఒక్క కేసులో నిందితులకు శిక్షలు పడినప్పుడు సమాజం మంచి వైపు పయనిస్తుందని తెలిపారు. ఎలాంటి ఫైల్ అయిన పోలీస్‌స్టేషన్ నుండి స్వీకరించినప్పుడు సంబంధిత పోలీసు అధికారి ద్వారా ధ్రువీకరణ పత్రాన్ని ఇరువైపులా తీసుకునే విధంగా చూసుకోవాలన్నారు. న్యాయవాదులతో వ్యక్తిగతంగా ఎలాంటి సంబంధాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు సరైన నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ సిహెచ్ నాగేందర్, సిఐ పండేరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ డి.వెంకటి, ఎస్సై బాకీ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు గోపి, విజయ్, కోర్టు లైజన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

నాగోబా ఆవరణలో జెండాను ఆవిష్కరించొద్దు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆవరణలో ఎలాంటి జెండాను ఆవిష్కరించకూడదని ఆదివాసులు పేర్కొన్నారు. ఇటీవల నాగోబా ఆవరణలో ప్రధాన్ కులస్థుల కులగురువు హీరాసుక జెండాను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం విధితమే. శనివారం ఉమ్మడి జిల్లా 9తెగల ఆదివాసుల సంయుక్త సమావేశం కేస్లాపూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాయి సెంటర్‌ల నుంచి వచ్చిన పటేల్‌లు, సార్మేడీలు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఈ దుశ్చర్యకు పాల్పడడం ఆదివాసుల మధ్య చిచ్చు పెట్టడమేనన్నారు. అంతా కలిసి కట్టుగా ఉండాలని పేర్కొన్నారు. జెండా దహనంపై చర్చించారు. అనంతరం నాగోబా ఆవరణలో ఇక ముందు హీరాసుక జెండాను ఆవిష్కరించరాదని నిర్ణయించారు. ఈ సమావేశంలో పటేల్ వెంకట్‌రావ్‌తో పాటు వివిధ గ్రామాల సార్మేడీలు, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



బీఆర్ఎస్ రజతోత్సవ సభను అట్టహాసంగా జరపనున్నట్లు మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు జోగు రామన్న తెలిపారు. సభ విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణ గురించి శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదిలాబాద్, జైనథ్, బేల, రూరల్ మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచే స్థాయిలో ఉంటుందని, అందుకు పార్టీ కార్యకర్తలంతా కలిసికట్టుగా పని పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బహిరంగ సభ, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి, సావాపురే విజయ్, మార్సెట్టి గోవర్ధన్, ఊషన్న ప్రభాకర్, భోజన్న, నల్ల మహేందర్, వేణు యాదవ్, బట్టు సతీష్, దేవన్న, గంద్రత్ రమేష్, కొమ్రం రాజు, దేవదాస్, గంగారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అక్షర స్కూల్ వార్షికోత్సవం

నవతెలంగాణ-నిర్మల్



లక్ష్మణచాంద మండలం కనకాపూర్ గ్రామంలో గల అక్షర స్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత, మానవతా విలువలను నేర్పించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ నరేష్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, మాజీ సర్పంచులు మేకల రాజేందర్ యాదవ్, ప్రతాపరెడ్డి, బోరిగాం భీమన్న, కొండ్రు రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటి కుంటలో పడి ఇద్దరు బాలురు మృతి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మావల మండలంలో విషాదం నెలకొంది. నీటి కుంటలో ప్రమాదవశాత్తు పడి గల్లంతైన ఇద్దరు బాలుర మృతదేహాలు లభ్యమయ్యాయి. శనివారం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న నీటి కుంటలో స్నానానికి వెళ్లిన ముగ్గురు బాలురులో సంజీవ్(12), రాహుల్(11) స్నానం చేస్తుండగా గల్లంతయ్యారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న మావల పోలీసులు ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరు బాలుర మృతదేహాలను వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రిమ్స్‌కు తరలించారు. పిల్లలు 170 కాలానికి చెందిన వారని ఎస్ఐ పేర్కొన్నారు. కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.



సహకార సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సారంగాపూర్

రూ.64లక్షలతో నిర్మించిన మండలంలోని ఆలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని, 500 మెట్రిక్ టన్నుల గోదాంను శనివారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలుతో పాటు ఎరువులు, పురుగుమందులు అందజేస్తున్నామన్నారు. రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాం ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఉపాధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, డైరెక్టర్ నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ, డిజిఎం భాస్కర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ తాఫిక్ హుస్సేన్, సొసైటీ సిఈఓ మల్లేష్, డైరెక్టర్లు నాయకులు కాల్వ నరేష్, వడ్డే రాజేందర్‌రెడ్డి, గంగారెడ్డి, సారావు, రాజు, నర్సయ్య, కరుణాసాగర్‌రెడ్డి, భోజన్న, పోతన్న, విజయ్, చిన్నయ్య, వీరయ్య, గణేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-జైనథ్

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ సాయినాథ్ అన్నారు. శనివారం మండలంలోని పెన్‌గంగా పక్కన గ్రామాలైన సాంగ్వి, ఆనంద్‌పూర్, పెండల్‌వాడ, కామాయి, అకోలి గ్రామ పెద్దలతో జైనథ్ పోలీస్ స్టేషన్‌లో సీఐ డి.సాయినాథ్, ఎస్సై పురుషోత్తం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్‌గంగా నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌లను సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేసి, వారిపైన దొంగతనం కేసులు నమోదు చేస్తున్నట్లు, గ్రామాభివృద్ధి కమిటీలు ఇసుక వేలం వేసి డబ్బులు డిమాండ్ చేసినట్లయితే వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఎవరు కూడా అక్రమాలకు పాల్పడవద్దని తెలిపారు.



సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం రూరల్ మండలంలోని ముజ్గి గ్రామంలో కాంగ్రెస్ నిర్మల్ మండలాధ్యక్షుడు ఎంబరి గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని అందుకే సీఎం రేవంత్‌రెడ్డి పేదల కోసం ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టారని, భవిష్యత్తులో మరిన్ని నిత్యావసర సరుకులు రేషన్ షాపుల్లో అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొలాస మల్లేష్, రాజుల ప్రవీణ్, కన్న బొర్రన్న, గొట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి

- కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్



ఆదిలాబాద్‌టౌన్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎస్పీ నివాళి

నవతెలంగాణ-నిర్మల్

సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లా స్థాయిలో అధికారికంగా నిర్వహిస్తూ, మహనీయుడి సేవలను స్మరించుకోవడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. స్వాతంత్ర్య భారతదేశానికి ఒక దీపస్తంభంలా నిలిచారని, సామాజిక సమానత్వానికి, దళితుల హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చారిత్రాత్మకమైనదని తెలిపారు. భారత ఉప ప్రధాన మంత్రిగా, కార్మిక, వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో, నిరంకుశ భేదాభిప్రాయాలను ఎదుర్కొంటూ, విద్య, విజ్ఞానం, విలువలతో ఆయన ఎదిగిన విధానం నేటి యువతకు ఒక ప్రేరణగా నిలుస్తుందన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. నేటి యువత జగ్జీవన్ రామ్ జీవితం నుంచి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్, అంబాజీ, శంకర్, సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్మల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేఎల్పి నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు ఆకుల కార్తీక్, నాయకులు జమాల్, సత్యం చంద్రకాంత్, మల్లేష్, హిందూ వాహిని, భజరంగ్ దల్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు. శనివారం మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఎన్ రెడ్డి, ఆర్. ఉపాలీ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న, విఠల్ పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయంలో...

నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహనీయుడి సేవలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య భారతదేశానికి సామాజిక సమానత్వానికి, దళితుల హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చారిత్రాత్మకమైనదని తెలిపారు. భారత ఉప ప్రధాన మంత్రిగా, కార్మిక, వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : బడుగు బలహీనవర్గాలకు అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నారు. శనివారం పోలీస్ కార్యాలయంలో ఆయన 118వ జయంతి వేడుకలను నిర్వహించగా ఎస్పీ పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహనీయుల బాటలో నడిచినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ రాజ్యాంగ రచనలో, రాజ్యాంగంలో అనగారిన వర్గాల అభివృద్ధికి కీలక మార్పులు సంభవించినప్పుడు తన వంతు ముఖ్యపాత్ర పోషించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, సీహెచ్ నాగేందర్, డీపీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి ఆధ్వర్యంలో...

బాబు జగ్జీవన్ రామ్ ఒక దళిత నేతగా, ఉప ప్రధానిగా కేంద్రమంత్రిగా దేశంలోని బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేసిన నాయకుడని డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జగ్జీవన్ రామ్ చౌక్‌లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరిత విప్లవానికి నాంది పలికి దేశంలో వ్యవసాయరంగంలో ఆధునిక సంస్కరణలు చేసిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు మునిగెల నర్సింగ్, తాజా మాజీ కౌన్సిలర్ బండారి సతీష్, నాయకులు బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, యెల్టీ భోజారెడ్డి, సుధాకర్‌గౌడ్, కందుల సుకేందర్, రమేష్, ఎల్మ రామ్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్

డిగ్రీ కళాశాలలో...

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పృథ్వీరాజ్, ఎన్సీసీ అధికారి చంద్రకాంత్, ముబారక్, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో..

అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరిచిపోలేమని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మావల మండలాధ్యక్షులు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు రంజిత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్‌రెడ్డి, మాజీ ఎన్ఎస్‌యూఐ నాయకులు నరసింహచారి, మాజీ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, ఫేరోజ్, అలీం, వెంకటేష్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో..

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పు రావాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ చౌక్‌లో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహనికి పూలను సమర్పించి, గౌరవ వందనం తెలియజేశారు. మహనీయుడు జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మొట్ట మొదటి ఉప ప్రధానిగా పనిచేసి భారతదేశానికి ఎంతో స్ఫూర్తి ప్రేరణ కలిగించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు అజయ్, నారాయణ, మెట్టు ప్రహ్లాద్, వేణుగోపాల్ యాదవ్, బట్టు సతీష్, భోజన్న, మద్దుల ఊశన్న, గంగన్న, సంతోష్‌రెడ్డి, ముక్కెర ప్రభాకర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో..

పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రాంతీయ కేంద్రంలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.సంగీత, ఉమ్మడి జిల్లా అంబేద్కర్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ జగ్‌రామ్ అంతర్వేది, సిబ్బంది అనిల్, హరిదాస్, సయ్యద్ అలీ, అజీజా పాల్గొన్నారు.

ఉట్నూర్ : సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు సక్రమంగా అందినప్పుడే మహనీయుల కలలు సాకారమవుతాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని ఖుష్బు గుప్తా అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఈ తానాజీ, పీహెచ్ఓ సందీప్ కుమార్, పీవీటీజీ మనోహర్, మేనేజర్ శ్యామల, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో...

మండలంలోని అంగడిబజార్ సమీపంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహనికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బడుగుల కోసం హర్నిశలు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో భారత మాజీ ఉప ప్రధాని, దళితుల కోసం అహర్నిశలు పోరాడుతూ, భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప మేధావి బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తేజపూర్ గ్రామంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో. గాజుల గంగయ్య, నరేందర్, జూల సంతోష్, ఖదీర్, గాజుల సతీష్, గాజుల పోశెట్టి, గోనే అడెల్లు, చౌలమద్ది రంజిత్, తెడ్డు రమేష్, మహేష్, సంఘం సభ్యులు సాయి, భూమన్న, ఆశన్న, నర్సయ్య, స్వామి, రవి, అశోక్, మహేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : దేశ మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ జీవన్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కాంబ్లే బాలాజీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం తన జీవితాన్ని పేద దళిత అణగారిన వర్గాల కోసం త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్ : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గొప్ప ప్రజాస్వామిక వాదని ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, ఎంపీడీఓ జవహర్ లాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీడీఓ తహసీల్దార్ కార్యాలయంలో వేర్వేరుగా నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో ప్యాక్స్ ఇన్‌చార్జ్ చైర్మెన్ సురేష్ ఆడే, తహసీల్దార్ రాజలింగు, ఎంపీఓ సాయి ప్రసాద్, సూపరింటెండెంట్ గంగా సింగ్, ఆర్ఐ సురేందర్, నాయకులు దాదే అలీ, నర్సింగ్ మోరే, ఉద్ధవ్ కాంబ్లే, ప్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావ్, కే. మహేందర్, పంచాయతీ కార్యదర్శి మోతిరాం పాల్గొన్నారు.

తలమడుగు : మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శేఖర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అనగారిన, దళిత ప్రజల కోసం అనేక సేవలందించారని అన్నారు. ఖోడద్ గ్రామ అంబేద్కర్ త్రిశూల్ యువజన సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా జరుపుకొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది. ఖోడద్ మాజీ సర్పంచ్ సాకి ఆనంద్, దేవిదాస్, లస్మారెడ్డి, అమానుల్లాఖాన్, గంగ మల్లేష్, సుద్దాల గంగన్న, శివ కుమార్, స్వామి, నాగరాజు, ఆనంద్, రవి వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాంసి : తొలి ఉప ప్రధాని, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని శనివారం తాంసి మండలంతో పాటు భీంపూర్ మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బందితో పాటు మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఉట్నూర్



నేరడిగొండ



నార్నూర్



తలమడుగు

మాజీ మంత్రిని కలిసిన అవుట్ సోర్సింగ్ జేఏసీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా అవుట్ సోర్సింగ్ జేఏసీ నాయకులు మాజీ మంత్రి హరీశ్ రావును శనివారం హైదరాబాద్‌లో కలిశారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి వినతిపత్రం అందజేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ విధానం ఇంకా అమల్లోనే ఉందన్నారు. ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ ద్వారానే వేతనాలు చెల్లించాలని, అదే విధంగా మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవలు ఇవ్వాలని అన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని అదే విధంగా అవుట్ సోర్సింగ్, ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆ కుటుంబంలో ఒకరికీ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. దీనికి మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీను, ప్రధాన కార్యదర్శి అగ్గిమల్ల స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లూరి రవి, రాష్ట్ర అవుట్‌సోర్సింగ్ జేఏసీ ఉపాధ్యక్షులు రామగిరి సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల నరేష్, కోశాధికారి దువాస గోపాల్, సతీష్, సంఘర్ష్ రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో కాంగ్రెస్ నాయకుల భోజనాలు



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని ఆదివాసీ గ్రామమైన ఇందిరానగర్ గిరిజన కుటుంబంలోని ఇంటిలో కాంగ్రెస్ మండల నాయకులు శనివారం భోజనాలు చేశారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడుతూ పేదవారు సామాన్యులు సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ సన్న బియ్యంలో ప్రోటీన్స్, విటమిన్స్‌తో గల ఆహారాన్ని తిని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి రోడ్లు మురుగు కాలువలు, విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు. అనంతరం వివిధ గ్రామాలలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బొల్లారం బాబన్న, వెంకన్న యాదవ్, సల్ల దేవన్న, పోశెట్టి, జైరామ్, ప్రవీణ్‌రెడ్డి, రాకేష్, నారాయణ, సాయికుమార్, దేవరావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-జైనథ్

శ్రీరామ నవమి ఉత్సవాలతో పాటు పలు ఆలయాల వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం బోరజ్ మండలంలోని మాండగడ గ్రామంలోని మురళీకృష్ణ ఆలయం ప్రథమ వార్షికోవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంది సాయిమౌనా రెడ్డి హజరయ్యారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక ప్రవచన కర్త కృష్ణానంద గురించి, తెలిసిన ఆయన ప్రవచనాలు ప్రత్యక్షంగా వినడం ఇదే తొలిసారని దైవ ప్రవచనం అమృతం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు, మహిళా నాయకురాలు దేశెట్టి ప్రభావతి, మాజీ సర్పంచ్ సైపట్ మహేందర్, గ్రామ నాయకులు నర్ర విఠల్, ముక్కెర సంతోష్, మామిడి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హిరాజ్, నాయకులు అల్లూరి భూమరెడ్డి, బత్తుల శ్రీనివాస్, ముడుపు ప్రశాంత్‌రెడ్డి, బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న పాల్గొన్నారు.

నూతన డీఈఓను కలిసిన శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఏనుగు శ్రీనివాస్‌రెడ్డిని శనివారం కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యార్థుల మౌలిక వసతులపై మరింత శ్రద్ధ చూపించాలని కోరారు. కార్యక్రమంలో మావల మండలాధ్యక్షులు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు రంజిత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, అలీం పాల్గొన్నారు.

దాబాల్లో మద్యం, గంజాయి నిషేధం : ఎస్పీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దాబాలలో మద్యం, గంజాయి తాగడం, అమ్మడం నిషేధమని ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారిపై అంతర్‌రాష్ట్ర రహదారిపై ఉన్న దాబాల నిర్వాహకులు, ఓనర్లతో ఎస్పీ అఖిల్ మహజన్ గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గల దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా దాబాలలో మద్యం తాగడం మద్యం అమ్మకం, గంజాయి మాదకద్రవ్యాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేస్తూ, దాబాలను తాత్కాలికంగా సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దాబాలలో మద్యం తాగడం వల్ల వాహన ప్రమాదాలు సంభవించి, ప్రాణనష్టం పెరుగుతుందని ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్క దాబాలను కూడిన మంచి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కెమెరాలలో దాబాలలో వస్తున్న వారు వెళ్తున్నవారు, దాబా పరిసర ప్రాంతాలు హైవే లాంటి ప్రదేశాలు పూర్తిగా నిక్షిప్తమయ్యే విధంగా చూసుకోవాలన్నారు. దాబాకు వచ్చే ప్రతి వాహనం దాబా పార్కింగ్ స్థలాలలో మాత్రమే వేచి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై దాబాలకు వచ్చే వాహనాలు పార్కింగ్ చేయరాదని తెలియజేశారు. దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు నేరస్తులు పాల్పడే విషయాలను మాట్లాడిన, ఆయుధాలు కనిపించిన, గంజాయి మాదకద్రవ్యాలు ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. దాబాలలో పనిచేసే ప్రతి ఒక్క వ్యక్తి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఉండాలని వారి వేలిముద్రలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని సూచించారు. నిజాయితీతో పనిచేసి సక్రమ మార్గంలో సంపాదించుకోవాలని సూచించారు. దాబాలలో పనిచేసే వ్యక్తులపై ఎలాంటి మునుపటి కేసులు నమోదై ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, సీఐలు డి.సాయినాథ్, కే.ఫణిధర్, వెంకటేశ్వరరావు, భీమేష్, ఎస్సైలు మహేందర్, శ్రీకాంత్, దాబా నిర్వాహకులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-వాంకిడి



గ్రామ ఆరోగ్య పోషకాహార దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అర్లీ అంగన్వాడీ కేంద్రంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వినయ్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన మాట్లాడారు. నవజాత శిశువును పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య సంరక్షణ, పోషణ, పోషకాలతో కూడిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు సరైన సమయంలో తప్పకుండా టీకాలు వేయించాలని, అప్పుడే వారిలో రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఆస్పత్రుల్లోనే కాన్పు చేయించుకోవాలని, తల్లికి, బిడ్డకి అదే సురక్షితమని సూచించారు. 27 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, ఏఎన్ఎం గోదావరి, అంగన్వాడీ లక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణకు కలిసిరావాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కలిసి రావాలని మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్ అన్నారు. మండలంలోని తుంపెల్లి గ్రామంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రకు పార్టీ మండల అధ్యక్షుడు చరణ్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం రచించి 75 ఏండ్లు పూర్తైన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం మార్చే కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా రాజ్యాంగ రక్షణ కోసం కలిసి సాగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గ్రామస్థాయిలో రాజ్యాంగం, మహనీయుల కృషిపై అవగాహన కల్పించేందుకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్రలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో జిల్లా నాయకులు షైక్ కలీం, చునర్కర్ దీపక్, శంకర్, మల్లేష్, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే నిరుపేదలకు న్యాయం



నవతెలంగాణ-జైనూర్

కేసీఆర్‌తోనే నిరుపేదలకు న్యాయం జరిగిందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్ రావు అన్నారు. శనివారం సిర్పూర్(యు) మండల కేంద్రంలో కేసీఆర్ డైరీ, క్యాలెండర్లను మాజీ ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తి కావస్తున్నా ఆరు గ్యారంటీలు అమలుదశలోనే ఉన్నాయన్నారు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ఏదీ పూర్తిగా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో సిర్పూర్(యు) మండల పార్టీ అధ్యక్షుడు తొడసం ధర్మారావు, పార్టీ ఉపాధ్యక్షులు ఆర్కనాగోరావ్, పీఏసీఎస్ చైర్మన్ కేంద్రె శివాజీ, మాజీ ఎంపీటీసీ ఆత్రం వెంకటరావు, మాజీ సర్పంచ్ ఆత్రం రాజేశ్వర్, కోవ నాందేవ్, పెందూరు అర్జున్, తొడసం తిరుమన్‌రావు, కురుకుట్టే పర్లాద్, ఆత్రం ఓం ప్రకాష్, మండల నాయకులు భోజిరావు, భీంరావు, మాధవరావు, నరేష్, గజానంద్, ఆత్రం ప్రకాష్, గేడం యశ్వంతరావు, జలపత్రరావు, మడవి మాన్కు, గుణవంత్, నెహ్రూ, కర్ణు బాధిరావు, కార్యకర్తలు ఉన్నారు.

కళాకారులను వెలికితీసి ఉపాధి కల్పిస్తా



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో అనేక మంది కళాకారులు ఉన్నారని వారిని వెలికి తీసి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు టీవీఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నాగబాల సురేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పిక్చర్ టైం థియేటర్‌లో ఔత్సాహిక కళాకారులతో నిర్వహించిన సమావేశంలో యువదర్శకుడు దండనాయకుల మానస్‌తో కలిసి మాట్లాడారు. జిల్లాలో అనేక ప్రకృతి వనరులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటే సినిమా సీరియల్స్ షూటింగ్‌కు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 30 ఏండ్ల నుంచి సినిమా రంగంలో ఉన్నానని ఇప్పటివరకు 27 సీరియల్స్ 927 డాక్యుమెంటరీలు నిర్మించినట్లు తెలిపారు. కొన్ని సీరియల్స్‌తో నంది అవార్డులు అందుకున్నట్లు వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి 110 మందిని బుల్లితెరకు పరిచయం చేశానని,. రానున్న రోజుల్లో మరింత మందికి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. సినిమా అనేది వృత్తిగా స్వీకరించినప్పుడు ఉపాధి సాధ్యమవుతుందన్నారు. షూటింగ్ కోసం జిల్లాకు వచ్చే కళాకారులకు మౌలిక వసతులు అవసరమవుతాయని, ఇందుకోసం ప్రత్యేక స్టూడియో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాలో స్టూడియో ఏర్పాటు చేయడం అంటే చాలా సవాళ్లతో కూడుకొని ఉంటుందని, సీఎం సినీపరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, జిల్లా కేంద్రంలో స్థలం కేటాయిస్తే స్టూడియో ఏర్పాటుకు తను సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని సీఎంతో పాటు సినీ ఇండస్ట్రీ చైర్మన్ దిల్ రాజు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో నవజ్యోతి సాంస్కృతిక సారధి అధ్యక్షుడు ధర్మపురి వెంకటేశ్వర్లు, సభ్యులు రాధాకృష్ణచారి, వివిధ మండలాల కళాకారులు పాల్గొన్నారు.

పీఎంకేఎస్‌వైని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-కెరమెరి

పీఎంకేఎస్‌వై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అంజత్ పాషా అన్నారు. పీఎంకేఎస్‌వై 2.0 వాటర్‌షెడ్ యాత్రలో భాగంగా పరందోలి, ఇందాపూర్, గుండుగూడ గ్రామాల్లో శనివారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మాట్లాడారు. నేల, నీరుని సక్రమంగా వినియోగించాలని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత భూముల్లో ఉత్పాదకతను పెంపొందించే పశువులు, పండ్ల తోటలు, చేపల పెంపకం వంటివి పీఎంకేఎస్‌వై కింద చేసుకోవచ్చన్నారు. అంతే కాకుండా కమ్యూనిటీ షెడ్, బస్సు షెల్టర్, పశువుల బోను, టెంట్ హౌస్ వంటివి ఏర్పాటు చేసుకోవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవోను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఇందులో మాజీ ఎంపీపీ పెందూర్ మోతిరాం, మాజీ సర్పంచ్ నిర్మల, పంచాయతీ కార్యదర్శి సతీష్‌రావు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం సిర్పూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో ఉదయం 9 గంటలలోపే పార్టీ పతాకాలను ఆవిష్కరించాలని, ప్రతి వీధిలో, గ్రామంలో పార్టీ విశేషాలతో పాటు మన దేశాన్ని సమున్నత శిఖరాలపై నిలిపేందుకు మోడీ చేస్తున్న కృషిని స్థానికులకు వివరించాలని పేర్కొన్నారు.

ఎల్ఓసీ లెటర్ అందజేత

చింతలమానెపల్లి మండలకేంద్రానికి చెందిన జాడి తోగయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి చికిత్స కోసం రాగా అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 2 లక్షల ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే వర్గీయులు అందించారు.

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే
- ఘనంగా జయంతి వేడుకలు



ఆసిఫాబాద్ : పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బాబుజగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి సజీవన్ అధ్యక్షతన నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆర్డీవో లోకేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రిగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంస్కరణల ద్వారా విశేష కృషి చేశారని అన్నారు. 29 ఏండ్ల పాటు వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా పని చేశారన్నారు. హరిత విప్లవ ఉద్యమంలో భాగస్వామిగా, ఆహార, రక్షణ శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారని తెలిపారు. ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇందులో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా విద్యుత్ శాఖ అధికారి శేషరావు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు రేగుంట కేశవరావు, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, కుల సంఘాల నాయకులు బ్రహ్మయ్య, రూప్నర్ రమేష్, నగోషా శంకర్, మారుతి, జయరాజ్, గంగుబాయి తదితరులు పాల్గొన్నారు. డీపీఓ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఏఎస్పీ ప్రభాకర్ రావు ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, ఆర్ఎస్ఐలు లవన్, సందీప్, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం 117వ జయంతి వేడుకలను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్‌సిల్క్‌లోని జగ్జీవన్‌రాం విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి మాట్లాడుతూ సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమవుతుందని నమ్మి సామాజిక న్యాయం కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్‌రాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజకమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు. పీఆర్‌టీయూటీఎస్ నాయకులు బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఇందులో జిల్లా అధ్యక్షులు ఎటుకూరి శ్రీనివాస్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు. కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట రిటైర్డ్ తహసీల్దార్ ఎం సుభాష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మేడి చరణ్‌దాస్, రాజకమలాకర్‌రెడ్డి ఉన్నారు. పట్టణ పద్మశాలి సేవా సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇందులో అధ్యక్షుడు దాసరి వెంకటేష్, నాయకులు రాజయ్య, రవికుమార్, సదానందం, గడదాసు శంకరయ్య, దాసరి, నారాయణ, చిందం అశోక్, సింగం శ్రీనివాస్ పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జగ్జీవన్‌రాం జయంతి నిర్వహించారు. ఇందులో నాయకులు మర్త సత్యనారాయణ, సీనియర్ సిటిజన్‌లు పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో ఎంఆర్‌సీఎస్ సంఘం నాయకులు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన సేవలను కొనియాడారు. ఇందులో ఎల్లయ్య, రాజ్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

కెరమెరి : భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొని మాట్లాడుతూ జగ్జీవన్‌రాం జీవితం స్ఫూర్తిదాయకమని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఇందులో ఎంపీడీవో అంజాద్ పాషా, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్, పార్టీ మండల అధ్యక్షులు కుసుంరావు, ఈజీఎస్ ఏపీఓ మల్లయ్య, ఈసీ అబ్బూ నాయక్, జేరి మాజీ సర్పంచ్ కుంరం నాజేశ్వర్, కుతుబొద్దీన్, మారుతి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు సుజాయిత్ ఖాన్, సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనంద్ రావు, టీఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు గోగర్ల అశోక్, మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య, దళిత సంఘాల నాయకులు గై క్వాడ్ రాంచందర్, గైక్వాడ్ శివాజీ, జాదవ్ సాంబ, పెందూర్ శ్రీనివాస్, తిరుసుల్లా సంతోష్, కంబాల శ్రీనివాస్, పోర్ల స్వామి, శ్రీకాంత్, ఆకాష్, మల్లేష్ పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో..



కెరమెరిలో..

భోజనం చేసి.. బాగోగులు అడిగి..

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం క్షేత్రస్థాయిలో ఏ విధంగా ఉందని లబ్ధిదారులు ఏ విధంగా భావిస్తున్నారని విషయం తెలుసుకోవడానికి వారి ఇంటికి వెళ్లి సన్న బియ్యం భోజనం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో మండలంలోని ఆర్‌ఆర్ కాలనీలో దళితుడైన తక్సండే శంకర్ ఇంట్లో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వరరావుతో కలిసి వెళ్లి లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ వెంకటేష్ దోత్రే భోజనం చేశారు. వారి కుటుంబ వివరాలతో పాటు సన్న బియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుడుకి తెలుగు రాకపోవడంతో ఆయన మాతృభాష మరాఠీలో ముచ్చటించాడు. లబ్ధిదారుడు తనకు వద్ధాప్య పెన్షన్ రావడం లేదని, ఉపాధి హామీ పనికి దూరమయ్యామని మహిళలు తెలుపగా వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకంతో పేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి రోజు దళిత కుటుంబంలో భోజనాలు చేయడం మర్చిపోలేనని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహశీల్దార్ రోహిత్ దేశ్పాండే, ఆర్ఐ రహమత్ అలీ, మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.



లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆన్‌లైన్‌లో దరఖాస్తుకే మొగ్గు



నవతెలంగాణ-కెరమెరి

రాజీవ్ యువ వికాసం పథకానికి ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రకటనల్లో పేర్కొంటున్నా దరఖాస్తుదారులు మాత్రం ఆన్‌లైన్‌కే మొగ్గు చూపుతున్నారు. నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. దరఖాస్తు కోసం ఆదాయ, కులం సర్టిఫికెట్లు జత చేయాలంటూ మొదట్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి తర్వాత సవరించి రేషన్ కార్డు ఉంటే సరిపోతుంది ఆదాయ సర్టిఫికెట్ అవసరం లేదని స్పష్టం చేసినప్పటికీ దరఖాస్తుదారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మంజూరయ్యే నాటికైనా ఆదాయ సర్టిఫికెట్ అవసరమవుతుందంటూ మొండిగా హడావుడి చేస్తున్నారు. దీంతో సెలవు దినాల్లో సైతం మీ సేవా కేంద్రాలు కళకళలాడుతున్నాయి. దీంతో తాము ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని మీ సేవకు వచ్చే ఇతర దరఖాస్తుదారులు వాపోతున్నారు. ఆన్‌లైన్ సర్వర్ సమస్య, డబ్బులు లేకుండా దరఖాస్తుకు పేదలు ఇబ్బందులు పడొద్దని ఎంపీడీవో అంజత్ పాషా నేరుగా తమ కార్యాలయంలో సరైన పత్రాలతో ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్తున్నా వినిపించుకోవడం లేదు. ప్రభుత్వ కార్యాలయంలో ఆన్‌లైన్ చేస్తారో లేదోననే సందేహంతో జనాలు ఆన్‌లైన్ సెంటర్‌ల వైపే పరుగులు పెడుతున్నారు.

వాలీబాల్ విజేత హైదరాబాద్ జట్టు



విజేతగా నిలిచి ట్రోఫీ నగదు బహుమతి అందుకున్న హైదరాబాద్ జట్టు

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని గోలేట భీమన్న మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన 36వ వేణుగోపాల్ మెమోరియల్ ఇన్విటేషనల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచింది. మూడు రోజుల పాటు పోటీలు జరగగా శనివారంతో ముగిశాయి. ఫైనల్‌లో బెల్లంపల్లి-హైదరాబాద్ జట్టు తలపడగా హైదరాబాద్ విజేతగా నిలిచింది. బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి విజేతగా నిలిచిన హైదరాబాద్ జట్టుకు ట్రోఫీ, రూ.30 వేల నగదు, రన్నరప్ బెల్లంపల్లి జట్టుకు ట్రోఫీ, రూ.20 వేల నగదు ను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం ఎం విజయబాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలపై అభిమానం ఉంటె ఎక్కడికైనా వెళ్లి చూడటం, ఆడటం జరుగుతుందన్నారు. క్రీడలతో శారీరకంగా ఆరోగ్యం తో పాటు మానసికంగా ప్రశాంత త చేకూరుతుందన్నారు. ఇందులో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, డీజీఎం ఐఈడీ శ్రీ ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి , సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్, ఆర్‌జీ 2 ఏరియా స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కిరణ్ పాల్గొన్నారు.

కల్యాణానికి జనకాపూర్ ఆలయం ముస్తాబు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రామాలయం శ్రీరామనవమి ఉత్సవాలకు ముస్తాబయింది. సీతారాముల కల్యాణ మహోత్సవానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జనకాపూర్ ఆలయం నుంచి పాత చెక్ పోస్ట్ వరకు ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు మైకులు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 11.59 గంటలకు పునర్వసు నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నసుముహూర్తంన జరుగనున్న కల్యాణ ఘట్టానికి వేలాదిగా భక్తులు తరలిరానున్నారు. ఆలయంలోని శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమాన్ సమేతంగా ఉన్న గర్భగుడితో పాటు శివాలయం, సాయి, మందిరాన్ని పూలతో అలంకరించారు. దీంతో పాటు ఆలయం ఆవరణలోనీ కల్యాణ మండపాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. ఆదివారం ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అర్చకుడు వినాయక శర్మ తెలిపారు.

ఘనంగా అశోక చక్రవర్తి జయంతి వేడుకలు

నవతెలంగాణ-వాంకిడి

కలింగ యుద్ధం సామ్రాట్ అశోక చక్రవర్తి 2330వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ బీహార్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ ,అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అశోక సామ్రాట్ యుగంలో, సామాజిక ప్రక్రియ బలోపేతం చేయబడిందన్నారు. ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు, రోడ్లు వేయించడం, రోడ్లకు రెండు వైపులా చెట్లు నాటించడం వంటి చేశారని గుర్తు చేశారు. మనుషులకే కాకుండా జంతువులకు ఆస్పత్రులను నిర్మించి సేవలు అందించారని, 24 గంటలు తెరిచి ఉండే మందుల షాపులు ఏర్పాటు చేయించారని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఇందులో సంఘ ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు జైరామ్ ఉప్రే, అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి ప్రతాప్, సభ్యులు రోషన్, విజయ్, మనోజ్, ప్రశాంత్, జాడే వెంకట్, విఠల్, శ్యామ్‌రావు, దుర్గా, రమేష్, పాండు, నగేష్ పాల్గొన్నారు.



విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

నవతెలంగాణ-మంచిర్యాల



జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 3 న నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనపబర్చి ల్యాప్‌టాప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా 7వ తరగతి చదువుతున్న విద్యార్థి శ్రేయకు కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ల్యాప్‌టాప్ అందించారు. శ్రీ చైతన్య స్కూల్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, రాష్ట్ర సమన్వయకర్త శ్రీ జయరాజ్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏజీఎం శ్రీ అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపాల్ అయూబ్, డీన్ నాగేశ్వర్ రావు, ఐపీఎల్ ఇన్‌చార్జి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

మంచిర్యాల

ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

నవతెలంగాణ-జన్నారం

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్ఐ రాజ వర్ధన్ కోరారు. శనివారం మండలంలోని లోతొర్రే గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, యువకులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. యువత గంజాయి, తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం యువకులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా యూత్‌కు వాలీబాల్ కిట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా యూత్ డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని గంజాయికి అలవాటు అవుతున్నారని, చదువుకునే వయసులో చెడు వ్యసనాలకు అలవాటు కాకూడదని చదువే మన జీవితాన్ని మార్చుతుందన్నారు. గ్రామీణ ప్రాంత యువకులు చదువుపై శ్రద్ధ పెట్టాలని మీకు అన్ని విధాల నా సహాయ సహకారాలు అందిస్తానని గ్రామంలోని యువకులకు సూచించారు.

నిర్వాసిత గ్రామంలో మోటార్ ఏర్పాటు

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ నిర్వాసిత గ్రామమైన దుబ్బగూడెంలోని హనుమాన్ దేవాలయం వద్ద శనివారం సింగరేణి ఆధ్వర్యంలో నీటి బోర్కు మోటర్ను ఏర్పాటు చేశారు. మందమర్రి జీఎం దేవేందర్ శుక్రవారం గ్రామంలో పర్యటించిన సంధర్భంగా దుబ్బగూడెం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బోర్ సరిగ్గా పని చేయడం లేదని, బోరు మోటార్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరడంతో శనివారం సింగరేణి అధికారులు బోర్కు మోటార్ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రామస్తులు మోటారు ప్రారంభించారు. బోరు మోటార్ను కేటాయించినందుకు గ్రామస్తులు జీఎం దేవేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు గోనెల శ్రీనివాస్, బూరుగుపల్లి రమేశ్, దుర్గం శ్రీనివాస్, బోగె రామకృష్ణ, నాగపూరి శ్రీనివాస్, శాకర్మాన్ మహేందర్, ఎండీ రఫీ ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

- మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని జన్నారం మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. అనంతరం ఆ గ్రామంలో చౌక ధరల దుకాణంలో ఏర్పాటు చేసిన పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. త్వరలో ఆరు గ్యారెంటీ స్కీములను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి గ్రామంలో అర్హుల లిస్టును తయారు చేస్తున్నామన్నారు. అర్హులకు పెన్షన్లు కూడా ఇస్తామన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బాసటగా నిలవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, బండారి స్వామి, మామిడి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ సత్యం, మామిడిపల్లి ఇందయ్య రమేష్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి శస్త్ర చికిత్సలు



నవతెలంగాణ-మంచిర్యాల

లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గీతా అధ్యాయన మండలి లో గతంలో పలువురికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 75 మందికి శస్త్ర చికిత్సలు అవసరం ఉండగా మొదటి విడతలో 54 మందికి లయన్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేకుర్తి ఐ హాస్పిటల్ కరీంనగర్ లో ఉచితంగా కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించి శనివారం వారిని డిశ్చార్జ్ చేసినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ ప్రోగ్రాం చైర్మన్ లయన్ వి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆర్గనైజేషన్ ద్వారా వివిధ ప్రాంతాలలో ఇలాంటి ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు ఉచితంగా బస్సు సౌకర్యం, వసతి, భోజన సదుపాయాలను అందిస్తూ ఉచితంగా కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. డాక్టర్ కే సుగుణాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ విజన్ సెక్రెటరీ, లయన్ వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ విజన్ ఆపరేషన్ చేసుకొని వచ్చిన వారికి నెలరోజుల పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో లయన్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు లయన్ బాలమోహన్, గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాకేష్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ లయన్ వెంకటేశ్వర్లు, గీత అధ్యాయనమండలి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదంపై హర్షం

- ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లి గ్రామంలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదంపై బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ బిల్లు పార్లమెంట్ రాజ్యసభలో ఆమోదం పొందడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి బాల్రాజ్, మండల ఉపాధ్యక్షులు పెద్దపల్లి శంకర్, బీజేపీ నాయకులు ఆయిల్ సురేందర్, సూత్రాల కార్తీక్, మహిళ ప్రధాన కార్యదర్శి చారులత, యువ మోర్చా నాయకులు అనిల్, సాయి పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు



సమావేశంలో మాట్లాడుతున్న వంగూరి రాములు

నవతెలంగాణ-నస్పూర్

దేశవ్యాప్తంగా మే 20న జరిగే సమ్మెను కార్మికులు వారి పని ప్రాంతాల వద్ద, బస్తీలలో, గ్రామాలలో, పట్టణ ప్రాంతాలలో, మండల, జిల్లా కేంద్రాలలో జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు పిలుపునిచ్చారు. శనివారం శ్రీరాంపూర్ సీఐటీయూ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు జి ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి తెచ్చుకున్న హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తుందని పేర్కొన్నారు. కార్మికులను శ్రమదోపిడికి గురిచేసి పెట్టుబడిదారుల బొజ్జలు నింపడానికి ఈ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు పట్టుకొచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్‌లు దేశంలో అమలు జరిగితే కార్మికులకు ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. కనీస వేతనం అడిగే హక్కులు ఉండవని, సమ్మె చేసే పరిస్థితి కూడా ఉండదని, అందుకే కార్మిక వర్గం, ప్రజానీకం, యువత, మేధావులు, సామాజిక సంఘాల నాయకులు ఆలోచించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, జిల్లా సహాయక కార్యదర్శులు దూలం శ్రీనివాస్, భానుమతి, జిల్లా కమిటీ సభ్యులు సమ్మక్క, శోభ పాల్గొన్నారు.

కుల వృత్తులను ఆదుకోవాలి



తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీసీ నాయకులు

నవతెలంగాణ-మంచిర్యాల

కుల వృత్తులు చేసుకొని జీవించే వారికి రాష్ట్ర ప్రభుత్వము నిధులు విడుదల చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కులవృత్తులకు సరైన న్యాయం జరుగుతుందని రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బీసీ కులాలకు అన్యాయమే ఎదురయిందని, 1984లో అప్పటి ప్రభుత్వం కులవృత్తులకు ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఫెడరేషన్ లను ఏర్పాటు చేస్తే గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫెడరేషన్‌లకు నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. తాజాగ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫెడరేషన్ల నిధుల విడుదలపై ఉసే ఎత్తడం లేదని, కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కులాల ఆర్థిక అభివృద్ధికై ఒక్కొక్క ఫెడరేషన్‌కి రూ. 5000 కోట్ల బడ్జెట్ విడుదల చేయడంతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్లకు రూ.2000 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు కర్రె లచ్చన్న, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, జిల్లా కార్యదర్శి శాఖపూర్ భీమ్సేన్, నాయకులు బండ సతీష్, రమేష్, ఆరెంధుల రాజేశం పాల్గొన్నారు.

గనులపై అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి



న్యూటెక్ గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి వ్యాప్తంగా కార్మికుల ఆరోగ్య రీత్యా ప్రతి భూగర్భ గని ఉపరితల గనులలో, డిపార్ట్మెంట్లలో అంబులెన్స్, పారామెడికల్ సిబ్బంది సౌకర్యం కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆర్కె న్యూటెక్ గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. భూగర్భ గనులలో పనిచేస్తున్న సింగరేణి కార్మికుల ఆరోగ్య విషయంలో గనులలో, ఓపెన్ కాస్ట్ లలో అనేక విషవాయువులు ఉంటాయని, సింగరేణి కార్మికులకు ఆరోగ్య విషయంలో, సంక్షేమానికి కృషి చేస్తున్నామని చెప్తున్న సింగరేణి యాజమాన్యం నియమ నిబంధనలు పాటించి సౌకర్యాలు కల్పించే బాధ్యత తీసుకోవాలని, కార్మికుల ప్రాణాలను రక్షించడానికి యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మండుతున్న ఎండల తీవ్రతను తట్టుకోవడానికి మెడికల్ నిబంధనలను పాటించుటకు నాణ్యమైన మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను, కాలుష్య నివారణకు మాస్కులు, హ్యాండ్ గ్లౌజులు, ఎండ తీవ్రతను తగ్గించడానికి షెల్టర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా గతంలో సరియైన అంబులెన్స్ వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం మూలాన కార్మికుల ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడిందని, పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి, ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, శ్రీకాంత్, శేఖర్, ఓదెలు, రాజు పాల్గొన్నారు.

ఆదివాసులపై పెత్తందారుల పెత్తనమేంటి..?

- సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి బోడంకి చందు



బాధిత కుటుంబ సభ్యులో సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-జైపూర్

ఆదివాసుల కుటుంబాలను ఆటబొమ్మలుగా వాడుకుంటున్న పెత్తందార్ల పెత్తనం చివరాఖరుకు ఆత్మహత్యకు దారి తీసిందని సీపీఐ(ఎం) చెన్నూర్ ఏరియా కార్యదర్శి బోడంకి చందు అన్నారు. శనివారం వేమనపల్లి మండలం మంగనపెల్లి గ్రామానికి చెందిన ఎనగంటి చిన్నన్న వేధింపులకు ఆదివాసి యువకుడు నాయిని కన్నయ్య ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి విలేకరులతో బోడంకి చందు మాట్లాడారు. నాయిని కన్నయ్యను పాలేరుగా పనిలో పెట్టుకున్న ఎనగంటి చిన్నన్న పంట పొలాలకు పురుగు మందు పిచికారి చేసే పంపు చెడిపోయిందని భూతులు తిట్టడంతో మానసికంగా కృంగిపోయిన కన్నయ్య శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతికి కారకులైన చిన్నన్న అతని భార్య లక్ష్మిలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతునికి తెలియకుండా ఆయన భూమిని దొంగతనంగా పట్టా చేయించుకోవడం బాధాకరమని ఆదివాసి సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సీడం సమ్మక్క, సీపీఐ(ఎం) నాయకులు శ్యామల, ఉమారాణి, నాగజ్యోతి, సరిత, రమాదేవి, ఆదివాసి నాయకులు మర్మాల నాగమల్లు, మర్మాల కమల, ఆలం మదునయ్య, మహేశ్, సిడం సాయి, ఆలం రమేష్ పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మంచిర్యాల

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారు పీపుల్స్ ప్రోగ్రెసీవ్ ట్రస్ట్ అద్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ పరీక్షను జిల్లాలోని 4, 5, 6 తరగతులు చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజావేణు ఒక ప్రకటనలో పర్కొన్నారు. ప్రగతి నగర్‌లో గత కొన్నేళ్లుగా 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు పేద విద్యార్థులకు ఉచితంగా విద్యా బోధన చేస్తున్న పీపుల్స్ ప్రోగ్రెసీవ్ ట్రస్ట్ అద్వర్యంలో రానున్న విద్యా సంవత్సరానికి 5, 6, 7 తరగతిలో చేర్చుకోవడానికి విద్యార్థుల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నామని అన్నారు. ఇందుకోసం ఈ నెల 24 ఉదయం 09 :30 గంటలకు జిల్లా కేంద్రంలో ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, సైన్స్, గణితం నుంచి 20 ప్రశ్నలు చొప్పున మొత్తం 80 మల్టీ ఫుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయని అన్నారు. ఈ నెల 18 లోపు దరఖాస్తు గూగుల్ ఫామ్‌లో చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండారపు చక్రపాణి 9704634005, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజావేణు 9491345407 నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణకు పాదయాత్ర



నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని 6వ వార్డు మోదెలలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్రను వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్ ఆధ్వర్యంలో 300 మందితో అట్టహాసంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా పీసీసీ జనరల్ సెక్రెటరీ చిట్ల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో అప్రజాస్వామిక నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నటువంటి బీజేపీ విధానాలను ఎండ గట్టారు. అంబేద్కర్ ఆశయ సాధనకు గాంధీ చూపిన బాటలో నడుస్తూ దేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్, సీనియర్ నాయకులు దమ్మ నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, చాతరాజు రాజేష్, మొగిలి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రణాళికతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నవతెలంగాణ-నస్పూర్

విద్యార్థులు ముందస్తు ప్రణాళికలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం సింగరేణి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాసిన 62 మంది విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్, కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జీఎం శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యాబోధన చేయడం జరుగుతుందని, విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తు పాఠశాల దశ నుంచి ప్రారంభమవుతుందని, విద్యార్థులు ఉన్నత చదువులకు తొలిమెట్టు పాఠశాల అని, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించడంలో ముందుండాలన్నారు. పదవ తరగతి తర్వాత ఏ కోర్సులలో చేరాలనేది కెరియర్ గైడెన్స్ ద్వారా తెలుస్తుందని, నిష్ణాతులైన వారి సలహాలపై వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(ప) పి అరవింద రావు, పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సంతోష్, రిటైర్డ్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ చంద్ర ప్రకాష్‌రెడ్డి, జేసీఐ నేషనల్ ట్రైనర్స్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, బి శంతన్ పాల్గొన్నారు.

8న గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇన్‌క్లైన్ గని గైర్హాజరు కార్మికులకు ఈ నెల 8వ తేదీ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు గని మేనేజర్ లక్ష్మీ నారాయణ తెలిపారు. మార్చి నెలలో 16 అండర్ గ్రౌండ్, 20 సర్ఫేస్ కన్నా తక్కువ మాస్టర్లు చేసిన గనిలో 170 మంది ఉద్యోగులకు గని మేనేజర్ కార్యాలయంలో గైర్హాజరు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని, తప్పకుండా కౌన్సిలింగ్ హాజరు కావాలని సూచించారు. హాజరు కాని ఉద్యోగులకు కంపెనీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందన్నారు.

ఎస్టీపీపీ నెంబర్ వన్ ప్లాంట్‌గా అభివృద్ధి చెందాలి



నవతెలంగాణ-జైపూర్

దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి అత్యుత్తమ విద్యుత్ ప్లాంట్లలో సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ నెంబర్‌గా అభివృద్ధి చెందాలని ఎస్టీపీపీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చెన్నకేశవులు చిరంజీవి ఆశాభావం వ్యక్తం చేశారు. జార్ఖండ్ రాష్ట్రం ఎన్టీపీసీ నార్త్ ఖరంపూర్‌లో ఏజీఎం (ఓఅండ్ఎం)గా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్వర్తించిన ఆయన డిప్యూటేషన్‌పై సింగరేణి ఎస్టీపీపీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. దీనికి ముందు ఎస్టీపీపీ ఆవరణలో గల మైసమ్మ తల్లి దేవాలయంతో పాటు సీతారామచంద్రాలయంలో సతీ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్టీపీపీ ఇంచార్జీ ఈడీగా బాధ్యతలు నిర్వహించిన జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, సిబ్బంది ఈడీ చెన్నకేశవుల చిరంజీవికి పూల మొక్క అందజేస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చీఫ్ (ఓఅండ్ఎం) జేఎస్ సింగ్, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏజీఎం(సివిల్) ప్రసాద్, ఏజీఎం(ఫైనాన్స్) మురళీధర్, డీజీఎం(పర్సనల్) అజ్మీరా తుకారం పాల్గొన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలో వడూర్ గ్రామంలో శనివారం క్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ ఆడి ప్రారంభించారు.



అనంతరం యువకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఆటల వరకే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ రక్షణలో యువత ముందుండాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దేశ రక్షణలో యువత ముందుండాలని ఎమ్మెల్యే పాయల శంకర్ పేర్కొన్నారు. వీజీఎస్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొంది ఇటీవల అగ్నివీర్‌కు ఎంపికైన ఎనిమిది మంది అభ్యర్థులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అగ్నివీర్‌లో ఉద్యోగాలు చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం గొప్ప అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, వీజీఎస్ రాకేష్, లక్ష్మణ్ పేర్కొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

మామడ మండలంలోని ధన్నీ నాయక్ తండకు చెందిన హేమ్లా నాయక్ సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెసుకున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బాధితకుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, ఆయన ఆత్మకు శాంతికలుగాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

తరోడ మీదుగా 11 వరకు రాకపోకలు బంద్

నవతెలంగాణ-జైనథ్

బోరజ్ మండలంలోని తరోడ గ్రామంలోని తర్నం బ్రిడ్జ్‌పై గల మిషన్ భగీరథ పైప్ లైన్ కిందికి దించి, మరమ్మత్తులు చేస్తున్నందున తేది 7నుంచి11వరకు తర్నం బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్డు మూసి వేయడం జరుగుతుందని, జైనథ్, బేల వెళ్లే వాహనదారులు లాండసాంగ్వి మీదుగా నిరాల రోడ్డును ఉపయోగించుకోవాల్సిందిగా జైనథ్ సీఐ డి.సాయినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

చిన్నారుల కంటి పరీక్షలకు ప్రణాళిక సిద్ధం

నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల జిల్లాలో 969 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు సుమారు 37,920 పిల్లలకు కంటి పరీక్షలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7న ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లాలోని 8 ఆర్‌బీఎస్‌కే టీముల ద్వారా, జిల్లాలోని ఆప్తమిక అధికారులు ద్వారా చిన్న పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి కంటి పరీక్షలు చేసి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో కనురెప్ప వాలిపోవడం, దూరపు చూపు లేకపోవడం, కంజక్టైల్ ఐడీసీజేఎస్ దెబ్బ తగలడం, మెల్లకన్ను ఇంకా చాలా కంటికి సంబంధించిన వ్యాధులను గుర్తించి కంటి వైద్య నిపుణులతో పరీక్షలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు.

సమస్యల పరిష్కారానికి 7న చలో హైదరాబాద్

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం అంజయ్య భవన్ కు తరలిరావాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏఆర్‌రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. యూనియన్ల పై విధించిన ఆంక్షలు ఎత్తివేత, వేతన సవరణ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, ప్రభుత్వమే ఎలక్ట్రిక్ బస్సులు కొని ఆర్టీసీకి ఇవ్వాలని, యూనియన్‌లపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని, 2021 వేతన సవరణ చేపట్టడం వంటి సమస్యలకై పోరాడుదామని తెలిపారు. ఈ సభకు స్పెషల్ ఆఫ్, ఫస్ట్ షిఫ్ట్ డ్యూటీ దిగిన కార్మికులతో పాటు మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అవాల్‌పూర్‌లో 'పోలీసులు మీ కోసం'

నవతెలంగాణ-బేల

మండలంలోని అవాల్‌పూర్ గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమాన్ని శనివారం జైనథ్ సీఐ డి.సాయినాథ్, బేల ఎస్సై దివ్యభారతి, పోలీస్ సిబ్బందితో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ సాయినాథ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్, రోడ్డు భద్రత, 100 డయల్, షీటీమ్స్, మట్కా, బెట్టింగ్ నిషేధం, డ్రంక్ అండ్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు.

బదిలీపై వెళ్తున్న ఓవర్‌మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇంక్లైన్ గని సేఫ్టీ ఓవర్మెన్ సెగ్గం శ్రీనివాస్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా టీబీజీకేఎస్, ఎస్సీ, ఎస్టీ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ప్రతాప్ సారంగపాణి, వెంకటేశ్, సింగతి కృష్ణ, యాదగిరి, సత్య, ప్రసాద్, రాజ్‌కుమార్, తిరుపతి, అర్జున్, పసిక వెంకటేశ్, మేకల రమేశ్, కుమార్, మహణమ, శ్రీను, విశాల్, మారం రమేశ్, ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు కండె నవీన్, నాయిని శ్రీనివాస్, కనకం రమేష్, ఆవునూరి రవి పాల్గొన్నారు.

25 కిలోల బియ్యం అందజేత

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణానికి చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యుడు ఉప్పరి మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి సంఘం నాయకుడు సుంకరి తిరుపతి 25 కిలోల బియ్యం అందించాడు. కాపు సంఘం నాయకులతో కలిసి వెళ్లిన ఆయన ముందుగా కుటుంబసభ్యులను పరామర్శించాడు. అనంతరం బియ్యం బస్తా అందించాడు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సిర్పూరు తాలూకాలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు మృతి చెందిన సమయంలో ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యం బస్తా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గజ్జి రామయ్య, తాటి రాంచందర్, కలికోట రమణయ్య, ఏస సత్యనారాయణ, వద్ది శ్రీధర్, కస్తూరి అఖిలేష్, పులిశెట్టి వినోద్ పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం ఎన్నికలు వాయిదా

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికల ప్రక్రియను శనివారం వాయిదా వేశారు. ఎన్నికల కమిటీ సభ్యులు చేసిన వినతి మేరకు ఈ ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన వాసాల ప్రభాకర్, కటకం మధూకర్‌లు తెలిపారు. వాస్తవానికి ఈ నెల 14న ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, ఈ నెల 2, 3, 4 తేదీలలో నామినేషన్లు స్వీకరించారు. అధ్యక్ష స్థానానికి ఐదుగురు, ప్రధాన కార్యదర్శి స్థానానికి నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. 5వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉండగా, ఈలోగానే ఎన్నికలు వాయిదా వేయాలని ఎన్నికల కమిటీ సభ్యులు అంజనేయులు, గడదాసు మల్లయ్య, సిందం చంద్రయ్య, నల్ల కనకయ్య, కొంగ సత్యనారాయణ, గుల్లపల్లి ఆనంద్, సిందం శ్రీనివాస్‌లు ఎన్నికల అధికారులకు వినతిపత్రం అందించారు. వీరి వినతి మేరకు ఎన్నికలు వాయిదా వేశారు. రీ షెడ్యూలును ఎన్నికల కమిటీ త్వరలోనే ప్రకటిస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు.

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ మహాలక్ష్మి కాలనీలో శనివారం మాదిగ ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ శనిగారపు రవి మాట్లాడుతూ బాబూజీగా ప్రసిద్ధుడైన జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధుడు రాజకీయవేత్తగా దేశానికి ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలాగాని రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు విక్రాంతి, బేడ బుడగ జంగం సంఘ నాయకులు మిరియాల ధర్మపురి, దరువు భోజన్న, రమేష్, రాజు పాల్గొన్నారు.

నేరడిగొండ : బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ జడ్పీటీసీ జహీర్, మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, మాజీ వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మెన్ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు పండరీ, రుక్మన్ సింగ్, గులాబ్, ప్రతాప్, రమేష్, సవాయ్, లింబాజి, కమలాకర్, శేఖర్ పాల్గొన్నారు.

జన్నారం : కుల రహిత సమాజం కోసం పాటుపడిన బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భరత్ కుమార్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్‌రామ్117వ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ భవనంలో ఆయన చిత్రపటానికి పలు సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగ్జీవన్ రామ్ కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్ మామిడిపల్లి ఇందయ్య దాముఖ కరుణాకర్, దుమల రమేష్, బండారి స్వామి, ముల్కల ప్రభాకర్, ప్రశాంత్, జంగం రవి, ఈర్నాల గంగన్న, మందా రాజేష్, ముజాఫర్ అలీ ఖాన్, మాణిక్యం, కందుకూరి ప్రభుదాస్, స్వామి పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి

కాసిపేట : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు క్రాంతి, విద్యా సాగర్ పాల్గొన్నారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిపై బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతిని బన్న లక్ష్మన్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, బెల్లంపల్లి ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్, ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కనుకుల తిరుపతి, ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బన్న లక్ష్మన్ దాస్, నాగేశ్వరరావు, జనార్దన్‌రెడ్డి, సర్వేయర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

జైపూర్ : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని ఉమ్మడి మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. భీమారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ మదుసూధన్ సిబ్బందితో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అదేవిధంగా జైపూర్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

మందమర్రి : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలని మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ బి లింగయ్య, పబ్లిక్ హెల్త్ వర్కర్లు సీహెచ్ రాజశేఖర్, ఎస్ భాను, ఇన్‌చార్జి టీఎంసీ రఘురాం, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి శ్యాంబాబు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, సిస్టం అసిస్టెంట్ వి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరడిగొండ



మందమర్రి



ప్రతి శనివారం పరేడ్ నిర్వహణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సిబ్బంది మధ్య సత్సంబంధాలు మెరుగుపరచడానికి ప్రతి శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పరేడ్ నిర్వహించబడుతుందని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన పరేడ్‌లో ఎస్పీ పాల్గొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మొదటగా రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ డి.వెంకటి ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించి, పరేడ్‌ను ప్రారంభించారు. 9 ప్లాటోన్‌లతో కూడిన పరేడ్ విడతలవారీగా ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పరేడ్ వల్ల మానసికోల్లాసం, ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. పోలీసు సిబ్బంది మధ్య ఒకరి పట్ల ఒకరికి గౌరవం, సత్సంబంధాలు మెరుగుపడతాయని తెలియజేశారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి పోలీసు క్రమశిక్షణ అనేది మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరికి పోలీసు క్రమశిక్షణ అనేది ముఖ్యమైనదని తెలియజేశారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి పోలీస్ స్టేషన్‌ల వారిగా వారాంతపు సెలవును అమలు చేయాలని సూచించారు. సిబ్బంది అనవసరంగా విధులకు గైర్హాజరు కాకుండా ఉండాలని సూచించారు. క్రమశిక్షణ తప్పిన ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎల్.జీవన్‌రెడ్డి, సీహెచ్ నాగేందర్, ఇన్స్‌పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగం జోలికి వస్తే ఊరుకునేది లేదు

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-కడెం

రాజ్యాంగం జోలికి వస్తే ఊరుకునేది లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని ఉడుంపూర్, కల్లెడ, నవాబ్ పేట్, పాండ్వాపూర్ గ్రామాలలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా గెలిచి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్న బీజేపీ నాయకుల తీరు సరికాదని అన్నారు. దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, మహాత్ముని ఆశయాలను కొనసాగిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పడిగెల భూమన్న, వైస్ చైర్మెన్ అబ్దుల్ మజీద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, మండలాధ్యక్షులు మల్లేష్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ, పీఏసీఎస్ చైర్మెన్ శైలజ రమేష్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తారి శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెంకల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ తక్కల సత్యనారాయణ, ముస్కు రాజు, సంజీవ్ పటేల్, నచ్చన్ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న పాల్గొన్నారు.

నేరడిగొండ : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆడే గజేందర్ అన్నారు. శనివారం మండలంలోని యాపాల్‌గూడ నుంచి ఇస్రుగూడ వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఆడే వసంతరావు ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అందరం కలిసి పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ తిత్రే నారాయణ్‌సింగ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్క యాదవ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మండలాధ్యక్షులు హీరాసింగ్, భీమ్‌రావు పటేల్, సీతారాం, జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, మురళీ, సోలంకి మహిపాల్, కుంట శంకర్, నాయకులు నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నగేష్‌మాజీ సర్పంచ్ యాదవ్ రావు పటేల్, మాజీ సర్పంచ్ గంగారాం, భీమ్‌రావు, యువ నాయకులు ఎండీ సద్దాం సింగరపు స్వామి, గజ్జెల అశోక్, మెస్రం హనుమంతు, దత్తు, శ్రీను, ప్రవీణ్, జంగు, ప్రకాష్, సిద్ధు, రమణ, మౌలానా పాల్గొన్నారు.

సారంగాపూర్ : మహనీయులు చూపిన మార్గంలో కాంగ్రెస్ పనిచేస్తుందని కాంగ్రెస్ మండలాధ్యక్షులు బొల్లోజి నర్సయ్య, డీసీసీబీ డైరెక్టర్ నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్ అన్నారు. శనివారం మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. రాజ్యాంగంతో పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పనిచేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యంరెడ్డి, వెంకటరమణారెడ్డి, పోతా రెడ్డి, నవీన్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, భోజాగౌడ్, నారాయణ రెడ్డి, సలీం, గంగాధర్, చిన్నయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ నిలిపేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఛత్తీస్‌ఘడ్‌లో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాద్‌లో సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ప్రజా ధర్నాలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకట నారాయణ పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీ జాతి హననానికి బీజేపీకి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండకు తెగబడుతున్నాయని అన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్‌కౌంటర్‌ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యాకాండను ప్రత్యేకించి ఆదివాసీ జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. దేశంలో ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్‌కు కట్టబెట్టారని, నేడు అడవి సంపదను ఆదానీకి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండి ఆదివాసులను గెంటివేయడానికి ఆపరేషన్ కగార్‌ను తీసుకొచ్చిందని అన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఏప్రిల్ 8న హైదరాబాద్ లోనెక్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ప్రజాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గౌరాల సుభాష్, మారుతి, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎస్.నర్సింగ్, సంజీవ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హరీష్, పీవైఎల్ రాష్ట్ర నాయకులు మెస్రం మారుతి పాల్గొన్నారు.

నిర్మల్ : 8న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, ప్రజాపంథా ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ భవన్‌లో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న మాట్లాడారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే .లక్ష్మి సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు గంగన్న, పీఓడబ్ల్యు జిల్లా



నాయకులు గంగామణి, లక్ష్మి, లలిత, కమల పాల్గొన్నారు.

ఖానాపూర్ : ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ అన్నారు. శనివారం పట్టణంలోని విశ్రాంత భవనంలో గోడప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్‌కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని అన్నారు. 8న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు దుర్గం లింగన్న, గోనె స్వామి, గోట్ల ప్రసాద్, రేగుల గంగన్న, రాములు పాల్గొన్నారు.

నస్పూర్ : బీజేపీ ప్రభుత్వం ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో కగార్ పేరుతో అమాయక గిరిజనులను హత్యలు చేస్తోందని, బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కోల్బెల్ట్ డివిజన్ కమిటీ కార్యదర్శి బ్రహ్మానందం డిమాండ్ చేశారు. ఈ ఆపరేషన్ కగార్ వ్యతిరేకంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరుతూ శ్రీరాంపూర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం వద్ద పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యకర్తలు అప్పారావు, శంకర్, సమ్మయ్య సుధాకర్, వెంకన్న, రాజేష్, సురేష్, రాంబాబు, కృష్ణ, కమలమ్మ శిరీష, శారద, కవిత, మల్లేశ్వరి పాల్గొన్నారు.